క్లుప్తంగా

మస్తాన్‌యాదవ్‌కు అభినందనలు



వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బీసీ నేత డాక్టర్ మస్తాన్‌యాదవ్‌ను ఆదివారం బీసీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనను అభినందించారు. కార్యక్రమంలో అర్జున్‌గారి మురళి, సిహెచ్.కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, కృష్ణయ్య, చంద్రశేఖర్, రఫీ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

రాపూరు: మండలంలోని పెంచలకోనలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను మే 19 నుంచి నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఆదివారం నుంచి ఆలయ గోపురాలకు రంగులు వేయడం ప్రారంభించారు. అలాగే శ్రీవారి ఆలయంలోపల ఉన్న వంటశాల, యాగశాల వద్ద చలువపందిళ్ల నిర్మాణం, ఆలయం వెలుపల భక్తులు సేద తీరేందుకు, కూర్చునేందుకు నిర్మాణాలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల లోపు పనులు పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు తెలిపారు.

పెంచలయ్య సేవలు ప్రశంసనీయం



పెంచలయ్యను సన్మానిస్తున్న డీఈ విజయరామిరెడ్డి

రాపూరు: కండలేరు జలాశయం డివిజన్ 2 కార్యాలయంలో మ్యాన్ మజ్దూర్‌గా పనిచేస్తూ ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన పెంచలయ్య సేవలు ప్రసంసనీయమని డీఈ విజయరామిరెడ్డి తెలిపారు. పెంచలయ్యను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మ్యాన్ మజ్దూర్‌గా 33 సంవత్సరాలు సేవలు అందించారని కొనియాడారు. ఏఈ తిరుమలయ్య పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



కోట: గూడలిలోని అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి సునీల్‌రెడ్డి ప్రారంభించారు. త్వరలో జరిగే కనుపూరుజాతర, గూడలి సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలకు భక్తులు ఈ మార్గం గుండా వెళతారు. ఈ క్రమంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. గూడలి ఉప సర్పంచ్ విజయసారథిరెడ్డి, నాగార్జున్, వెంకటేశ్వర్లు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక



ఆంద్ర మణిదీప్



ఆంద్ర మణిదీప్



బి.రోహిత్



బి.మోక్షిప్రసాద్

కలువాయి: నవోదయ పాఠశాలకు కలువాయి మండలం నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. పెరంకొండ ఎంపీపీ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆంద్ర మణిదీప్, కలువాయి విశ్వం పాఠశాలకు చెందిన ఏ.వరుణ్‌దీప్, బి.రోహిత్, బి.మోక్షిప్రసాద్ ఎంపికయ్యారు. వారిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

వరుస చోరీలతో ప్రజల బెంబేలు

దొరవారిసత్రం : మండలంలో దొంగలు విజృంభించారు. వరుస చోరీలకు పాల్పడుతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల దొరవారిసత్రంలో పలువురి ఇళ్లతోపాటు రోడ్డు పక్కన ఉన్న దుకాణాల తాళాలు పగులగొట్టారు. గత నెలలో నెలబల్లి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి రాగి వైరును అపహరించారు. దీన్ని గమనించక ఒక వ్యక్తి తీగలు తగిలి మృతిచెందాడు. మూడు రోజుల క్రితం మేలుపాక గ్రామ పరిధిలో ట్రాన్స్‌ఫారంలోని రాగిని చోరీ చేశారు. రెండు రోజుల క్రితం కుప్పారెడ్డిపాళెంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీలో గుర్తుతెలియని దుండగలు తలుపులు పగులగొట్టి రెండు కంప్యూటర్లు, ప్రింటర్లు, రూ.40 వేలు వరకు నగదు చోరీ చేశారు. వరుస చోరీలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు గస్తీ నిర్వహించి చోరీలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామ రక్ష

- సీఎం జగనన్న చేసిన మంచిని ప్రతి ఇంటికీ వివరించండి
- కష్టపడే వారికి తప్పనిసరిగా గుర్తింపు
- వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి
- పార్టీ అనుబంధ సంఘాలతో భేటీ



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం (వెంకటగిరి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామ రక్ష అని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం తన నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో పార్టీ బలోపేతంపై వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న చేసిన పనులను వివరించాలన్నారు. అనుబంధ సంఘాలు గ్రామ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. టీడీపీ బూటకపు హామీలను వివరిస్తూ గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన వైనాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయానికి కష్టపడి పని చేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయకుండా టీడీపీ పగబట్టి నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించిందని తెలిపారు. దీంతో అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చంద్రబాబు చేసిన కుట్రను ప్రజలకు వివరించాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4న నాయుడుపేటలో సిద్ధం సభ నిర్వహించనున్నారని, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం దారుణం



ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సైదాపురం: సామాజిక పింఛన్లను ఇంటి వద్దే పంపిణీ చేయకుండా అడ్డుకోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఆయన ఆదివారం రామసాగరం పంచాయతీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బంది పడకుండా ఇంటి వద్దే పింఛను అందించేలా ముఖ్యమంత్రి జగనన్న చర్యలు తీసుకున్నారని తెలిపారు. అవ్వాతాతలపై పగబట్టిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిమ్మగడ్డ రమేష్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారని తెలిపారు. దీంతో అవ్వాతాతలు మళ్లీ పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదలను ఆదుకునేందుకు జగనన్న చేస్తున్న పనులను అడ్డుకుంటున్న చంద్రబాబుకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.వెంకటరత్నమ్మ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్ నాయుడు, ఎంపీటీసీ నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, మండల నేతలు అబ్బిరాజు, పార్థసారథి, వెంకటేశ్వర్లు, బొలిగర్ల శివ, ప్రకాష్ నాయుడు, నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే అజెండా



పర్లకొండలో ఓటు వేయాలని మహిళలను కోరుతున్న జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి

కలువాయి: అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని కలువాయి జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం పర్లకొండలో ప్రచారం చేశారు. పేదలు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలుచేసినట్టు వివరించారు. చేసిన మంచిని గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెలే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్.లక్ష్మీదేవి, సర్పంచ్ పామూరు కేశవులు, మాజీ సర్పంచ్ రత్నయ్య, తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పటాపంచల కృష్ణయ్య, సంకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయం తథ్యం



ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ముమ్మడి సుబ్బరావుయాదవ్

ఓజిలి: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని మాజీ జెడ్పీటీసీ ముమ్మడి సుమ, వైఎస్సార్ సీపీ నేత ముమ్మడి సుబ్బరావుయాదవ్ తెలిపారు. వారు ఆదివారం ఓజిలి గ్రామంలోని ఎస్ఎస్ఆర్ గిరిజన కాలనీలో మేము సైతం సిద్ధం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. వారు ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీటీసీ నవీన్, సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరకు పక్కాగా ఏర్పాట్లు

చిల్లకూరు : తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో ఈ నెల 2 నుంచి 5 వరకు జరిగే జాతరకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో నవీన్ కుమార్ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రతి ఏటా ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయం చుట్టూ చలువ పందిళ్లు, దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు, నెల్లూరు, కోట, ప్రాంతాల నుంచి బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్టు పేర్కొన్నారు. జాతరకు సుమారు ఐదు లక్షల మంది భక్తులు రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు శివ ప్రసాద్‌స్వామి, రమణయ్య పాల్గొన్నారు.

ఆలయానికి రెండు వైపులా పార్కింగ్

ముత్యాలమ్మ జాతరకు వచ్చే భక్తుల వాహనాలను రెండు వైపులా పార్కింగ్ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన వాహనాల పార్కింగ్‌కు స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కోట వైపు నుంచి వచ్చే వాహనాలకు ముత్యాలమ్మ గుడికి కుడి వైపున, గూడూరు, నెల్లూరు నుంచి వచ్చే వాహనాలకు గుడికి ఎడమ వైపున పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నట్టు తెలిపారు.

సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ

వాకాడు/కలువాయి : ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సామాజిక భద్రతా పెన్షన్‌ల పంపిణీని వలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయాల వద్ద అందజేస్తామని వాకాడు, కలువాయి ఎంపీడీవోలు గోపీనాథ్, ప్రభాకర్ తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తయ్యే వరకు ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేయబోమన్నారు. ఆయా సచివాలయాల వద్ద సెక్రటరీలు, సిబ్బంది పెన్షన్ ఇస్తారని, లబ్ధిదారులు ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు తీసుకురావాలని సూచించారు.

నేటి నుంచి పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

గూడూరు రూరల్ : పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు గూడూరులోని సిరామిక్ కళాశాలలో సోమవారం నుంచి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.సత్యనారాయణ తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన, పరీక్షలు రాసిన విద్యార్థులు అర్హులని, ఆసక్తిగలవారు దరఖాస్తులను ఈ నెల 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి సిరామిక్ కళాశాలలో ఉచిత శిక్షణతో పాటు మెటీరియల్ అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 9912342070, 8985348925, 7989146014లో సంప్రదించాలని కోరారు.

పేదలకు చీరల పంపిణీ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న రియాజ్ అహ్మద్

గూడూరు రూరల్ : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం దర్గా వీధిలోని షాదీ మంజిల్ ప్రాంతంలో లయన్ షేక్ రియాజ్‌అహ్మద్ పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మానవ సేవే రంజాన్ మాసం ప్రాముఖ్యత అని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం పేదలకు దానం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. షేక్ ఇలియాజ్ అహ్మద్, దర్గా కమిటీ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, ముజావర్, మగ్దూం, మొహిద్దీన్, నూర్ అహ్మద్, షెహనావాజ్, చాంద్‌బాషా, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 8.123 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 8.123 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



నాయుడుపేట: ప్రార్థనలు చేస్తున్న..



నాయుడుపేట: ఎస్ఏఎల్‌సీ చర్చి సమీపంలోని సమాధి తోటల వద్ద ప్రార్థనలు చేస్తున్న పాస్టర్, సంఘ పెద్దలు

నాయుడుపేట టౌన్ : నాయుడుపేటతోపాటు ఇతర ప్రాంతాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బేరిపేట ఎస్ఏఎల్‌సీ చర్చి, రోమన్ క్యాథలిక్ చర్చి సమీపంలోని సమాధి తోటలను పూలతో అలంకరించి తెల్లవారుజాము నుంచి ప్రార్థనలు చేశారు. ఎస్ఏఎల్‌సీ చర్చి సమీపంలోని సమాధితోటల వద్ద పాస్టర్ ప్రవీణ్‌రాజ్ దైవ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక పరిశుద్ధ కేతూరు కొలు సంఘం చైర్మన్ కేఎం కారల్ మధు, కళాచంద్, మాజీ పీసీసీ చైర్మన్ కేజే జ్ఞానానందం, సండే స్కూల్ కరస్పాండెంట్ ప్రేమ్‌చంద్, హోంగార్డుల తిరుపతి జిల్లా డీఎస్పీ చిరంజీవి పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం : దొరవారిసత్రం, కృష్ణాపురం ఏకొల్లు, ముచ్చలగుంట, రామారెడ్డికండ్రిగ, నెల్లూరుపల్లి, ఆనేపూడి, కుప్పారెడ్డిపాళెం, కృష్ణాపురం తదితర గ్రామాల్లో ఈస్టర్‌ను ఘనంగా జరుపుకున్నారు. శనివారం రాత్రి నుంచి ప్రత్యేక పార్థనలు చేశారు. పాస్టర్లు రెవరెండ్ ధనశేఖరన్, ప్రభుదాస్, డేవిడ్‌రాజ్, ఆశీర్వాదం, రవికుమార్ పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు : మండలంలోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సమాధులను విశేషంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ప్రశాంత్‌బాబు మాట్లాడుతూ మానవ జీవితానికి సన్మార్గం చూపించడమే క్రీస్తు సందేశంలోని సారాంశమన్నారు. ఇతర ప్రాంతాలలో స్థిరపడిన పలువురు క్రైస్తవులు రెండు రోజులు ముందుగానే స్వగ్రామానికి చేరుకుని వారి వారి పూర్వీకుల సమాధులను అలంకరించి స్మరించుకున్నారు.

కోటలో..

కోట: మండలంలోని క్రైస్తవులు ఈస్టర్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు పునరుత్థానం చెందిన రోజును పురస్కరించుని సమాధుల వద్ద పెద్దలకు నివాళులర్పించారు. కోట, విద్యానగర్‌లోని చర్చిలు, ప్రార్థనా మందిరాల్లో ఈస్టర్ వేడుకలు జరిగాయి. విద్యానగర్‌లోని హోలీప్రేయర్ చర్చిలో బిషప్ ప్రదీప్‌కుమార్ ఈస్టర్ సందేశాన్ని వినిపించారు. బెరాకా ఆరాధన మందిరంలో సంఘకాపరి నోవాబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



నాయుడుపేట: సమాధి తోటలను అందంగా అలంకరించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



వాకాడు: పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

జామియా మసీదు అభివృద్ధి కృషి



ప్రార్థనలు చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, సర్వజ్ఞ కుమార యాచేంద్ర, మస్తాన్‌యాదవ్

వెంకటగిరి రూరల్ : వెంకటగిరిలోని జామియా మసీదు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం సాయంత్రం వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు సర్వజ్ఞకుమార యాచేంద్ర, బీసీ నేత డాక్టర్ బొలిగర్ల మస్తాన్‌యాదవ్‌తో కలిసి మసీదు వద్ద ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక పార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలను అభినందించారు. సర్వజ్ఞకుమార యాచేంద్ర మాట్లాడుతూ గతంలో వెంకటగిరి పోరాటంలో అనేక మంది ముస్లింలు పాల్గొని ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. బీసీ నేత డాక్టర్ మస్తాన్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి యస్థానిబాషా, వక్ఫ్‌బోర్డు సభ్యుడు తాజుద్దీన్, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి మాడా జానకిరామయ్య, కౌన్సిలర్ ఎంఏ నారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో బీసీలకు సముచిత స్థానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రవీణ, కారూరు యువత



ఎస్సీ సెల్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఓజిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, నాయుడుపేట ఏఎంసీ డైరెక్టర్ పాకనాటి ప్రవీణ తెలిపారు. ఆమెకు మహిళా విభాగం అధ్యక్షురాలిగా రెండో సారి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో ఆమె ఆదివారం రాత్రి నాయుడుపేటలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిసి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ బీసీలకు రాజకీయంగా, సామాజికంగా అండగా నిలుస్తోందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం అత్తివరం పంచాయతీ కారూరు గ్రామానికి చెందిన బీసీ యువత ఇనుగుంట ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని యువతను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వెంకయ్య, సుబ్రమణ్యం, అరుణ్, పవన్, శ్రీహరి, జశ్వంత్, కిరణ్, వెంకటేష్, పోలయ్య, తిరుమల, జగదీష శివ, శేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ అధ్యక్షుడు

దొరవారిసత్రం : వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అక్కరపాక గ్రామానికి చెందిన మన్నేలి పురుషోత్తం ఆదివారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిశారు. ఆయనను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఎమ్మెల్యే కిలివేటిని డీవీ సత్రం వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డిని కూడా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కలిశారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్న గెలవాలి



దక్కిలి: ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

దక్కిలి : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్నికల్లో మళ్లీ జగనన్నే గెలవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్ రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు ఆదివారం దిగువమార్లగుంట, ఎగువ మార్లగుంట, వెంబులూరు పంచాయతీలోని అంబేడ్కర్ నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం జగనన్న అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేశారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సు ఉంటేనే పథకాలు అందేవన్నారు. చేసిన మంచిని గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్లగుంట సర్పంచ్ టి.వజ్రమ్మ, మాజీ సర్పంచ్ పి.ప్రభాకర్, చేనేత సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, భక్తవత్సలం, రామకృష్ణ, నాయకులు ఎం.నారాయణరెడ్డి, జి.శ్రీనివాసులునాయుడు, డి.వడ్డిపల్లి ఎంపీటీసీ వి.చెంచయ్య, సుబ్బరాయులు, వీకేవై సముద్రం సర్పంచ్ డీపీ యాదవ్, వేణు నాయుడు, పోలయ్య, కె.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా దక్కిలి యువత, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాదిరెడ్డి మునిరామ్‌రెడ్డి, రాజారెడ్డి, సంజీవులురెడ్డి, పాదిలి రమణయ్య, పిల్లి నారాయణరెడ్డి, రవి నాయుడు, మురళీరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి అడుగడుగునా నీరాజనం



ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్: వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని ఆయన తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి చేపట్టిన ప్రచారానికి జనాలు నీరాజనం పలుకుతున్నారు. ఆయన ఆదివారం 7, 8 వార్డుల్లోని అశోక్ నగర్, మాయా బజార్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. చేసిన మంచిన గుర్తించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, అన్నం మురళీ, దాసరి వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డి, గోపీయాదవ్, దయాకర్, వార్డు ఇన్‌చార్జులు చింతల శ్రీనివాసులు, కటకం శ్రీనివాసులు పాల్గొన్నారు.